ప్రజలతో మమేకం కావాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- కోనరావుపేట ఠాణా తనిఖీ

పోలీసు సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

కోనరావుపేట, నవంబర్ 7: పోలీసులు ప్రజలతో మమేకం కావాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. గురువారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. పరిసరాల్లో కలియదిరిగారు. కేసుల వివరాలు, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధుల పట్ల అలసత్వం చూపద్దని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని చెప్పారు. విలేజ్ పోలీస్‌లో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు చట్టాలు, షీ టీమ్స్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇక్కడ చందుర్తి సీఐ వేంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

రైతులు ఆందోళన చేస్తారని సింగారంలో కొనుగోళ్లు ప్రారంభం

సింగారంలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తున్న అధికారులు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 7: ధాన్యం కొనుగోళ్లపై అధికారులు అప్రమత్తమయ్యారు. సన్నవడ్ల కొనుగోళ్లలో జాప్యంపై సింగారం రైతులు ఆగ్రహంగా ఉన్నారని, ధర్నా చేయబోతున్నారని తెలుసుకొని గురువారం ఆగమేఘాలమీద కొనుగోళ్లు ప్రారంభించారు. ప్రభుత్వం సన్న రకానికి మద్దతు ధరపై క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పడంతో గ్రామంలోని రైతులు 700 ఎకరాల్లో సన్న రకం సాగు చేశారు. అయితే ఇటీవలే పంట కోసి గ్రామంలోని కొనుగోలు కేంద్రానికి తరలించారు. దాదాపు నెల రోజులు కావస్తున్నా కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో గురువారం నిరసన చేపట్టేందుకు గ్రామ కూడలికి చేరుకున్నారు. నాయకులకు, అధికారులకు సమాచారమిచ్చారు. విషయం తెలుసుకున్న అధికారులు గ్రామానికి చేరుకొని రైతులతో మాట్లాడారు. తప్ప, తాలు గురించి మాట్లాడారు. బ్యాగుకు 41.600 కిలోల ధాన్యం ఇస్తామని రైతులు ఒప్పుకోవడంతో డీఎస్‌వో వసంత కుమారి ఆధ్వర్యంలో కొనుగోల్లు ప్రారంభించారు. ఇక్కడ తహసీల్దార్ రామచంద్రం ఉన్నారు.

రాజన్నపేటలో షురూ

- 'నమస్తే' కథనానికి స్పందన

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 7: రాజన్నపేటలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. వడ్ల కొనుగోళ్లలో జాప్యంతో రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్న దుస్థితిపై '65 లారీలు దళారీల పాలు' పేరిట ఇటీవల నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితం కాగా, అధికారులు స్పందించారు. గురువారం కొనుగోళ్లు ప్రారంభించారు. కాగా, సన్నవడ్లకు మద్దతు ధరపై బోనస్ ఇచ్చి కొనుగోళ్లు చేపట్టాలని రైతులు కోరారు.

సర్కారు బడుల్లో గర్ల్ ఎంపవర్మెంట్ క్లబ్స్

- బాలికల సమగ్రాభివృద్ధి కోసమే ఏర్పాటు
- పాఠశాలల్లో నిత్యం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, నవంబర్ 7: బాలికల సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా సర్కారు బడుల్లో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ 2024-25 సంవత్సరంలో జిల్లాలోని 100 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, వీటి ద్వారా బాలికలకు ఉన్న సమస్యల పరిష్కారం, గ్రీవెన్స్ పరిష్కార వ్యవస్థ ఏర్పాటు, జెండర్ ఇష్యూస్, వ్యక్తిగత పరిశుభ్రత, హక్కులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో హెడ్ మాస్టర్ చైర్ పర్సన్‌గా, గర్ల్ చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్ కన్వీనర్‌గా, ప్రతి తరగతి నుంచి యాక్టివ్‌గా ఉండే ఇద్దరు బాలికలు, మహిళా పోలీస్ కానిస్టేబుల్, షీ-టీం సభ్యులతో గర్ల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, హై స్కూల్స్, జూనియర్, డిగ్రీ కాలేజీల్లోనూ అమలు చేయాలని సూచించారు. విద్యా సంస్థల్లోని మహిళలు, యువతులు తమ సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు జిల్లా వెబ్ పోర్టల్‌లో లింక్ ఆప్షన్ ఇవ్వాలని, అలాగే పాఠశాల, కళాశాల స్థాయిలో ఫిర్యాదుల స్వీకరణ కోసం కంప్లయింట్ పెట్టెలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆన్‌లైన్ యూఆర్ఎల్‌పై ప్రచారం కల్పించాలని, మహిళలు అజ్ఞాతంగా ఉంటూ ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ద్వారా పాఠశాల స్థాయిలో నెలకు ఒకసారి ప్రత్యేక సెషన్స్ నిర్వహించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈవ్-టీజింగ్, స్టాకింగ్, వాయిలెన్స్, చైల్డ్ అబ్యూస్, బాల్య వివాహాలు వంటి సమస్యలపై ఫిర్యాదుల నమోదు, వాటి పరిష్కారం, ఆర్థిక అక్షరాస్యత, మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. బాలికలకు ఐఐటీ, నీట్, న్యాయ శాస్త్రానికి సంబంధించిన పరీక్షలు, అందుబాటులో ఉన్న కెరియర్ ఆప్షన్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రకాల స్కాలర్షిప్స్, ప్రతిభ పురస్కారాలపై చైతన్యవంతం చేయాలన్నారు. ఇక్కడ సెక్రటరీ లీగల్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్, జిల్లా సంక్షేమాధికారి పీ లక్ష్మీరాజం, డీఎంహెచ్ఓ. డా.ఎం.వసంతరావు, పోలీస్, విద్యా శాఖ అధికారులు ఉన్నారు.

నిరుపేదలకు అండగా ప్రభుత్వం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రుద్రంగి, పల్లిమక్తలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రుద్రంగి/కోనరావుపేట, నవంబర్ 7: ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందని, అనేక పథకాలతో భరోసా కల్పిస్తున్నదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం రుద్రంగి, కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.15 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసి, ఆయాచోట్ల విప్ మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో మేలు చేస్తుందన్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన సనుగుల గోవర్ధన్, సుద్దాల భూమయ్య, దయ్యాల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు చెలుకల తిరుపతి, సామ మోహన్, తర్రె మనోహర్, బైరి గంగమల్లయ్య, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, దాసరి గంగారాజం, గంగాధర్, లచ్చిరెడ్డి, మహేశ్, పల్లిమక్తలో పార్టీ మండలాధ్యక్షుడు పాషా, నేతలు నాయిని ప్రభాకర్, నాగేందర్ పాల్గొన్నారు.

రుద్రంగి: సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

బాధిత కుటుంబానికి పరిహారం

వేములవాడ, నవంబర్ 7: వేములవాడ పట్టణానికి చెందిన ఆడెపు గంగాధర్ విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా, బాధిత కుటుంబానికి సెస్ సంస్థ ద్వారా మంజూరైన రూ.5లక్షల విలువైన చెక్కును గురువారం ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. గంగాధర్ 2023 జనవరిలో ఎల్‌టీ వైర్ తగిలి మృతిచెందగా, సెస్ సంస్థ రూ.5 లక్షల పరిహారం మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజం, ఏఈ సిద్ధార్థ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు

బోయినపల్లి, నవంబర్ 7: మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు అవుతాయని, యువత దూరంగా ఉండాలని సాంస్కృతిక కళాకారులు సూచించారు. గురువారం నర్సింగాపూర్ పంచాయతీ కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కళాకారుల బృందం లీడర్ పొత్తూరి రాజు ఆధ్వర్యంలో తమ పాటలు, నాటిక ద్వారా చైతన్యవంతం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పించారు. యువత కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెడుతున్నదని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు, కళాకారులు దేవయ్య, సంజీవ్ ఉన్నారు.

వైద్య సిబ్బందికి శిక్షణ

సిరిసిల్ల టౌన్, నవంబర్ 7: జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్(ఎంఎల్‌హెచ్‌పీ)లకు గురువారం ఎన్‌క్వాస్ స్టేట్ ప్రోగ్రాం అధికారి రాధిక ఎన్‌క్వాస్ శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని హెల్త్ వెల్నెస్ సెంటర్లు వచ్చే మార్చి నెల కల్లా (ఎన్‌క్వాస్)నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ సర్టిఫికెట్‌కు అర్హత సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఇక్కడ జిల్లా వైద్యాధికారి వసంతరావు, డీఐవో వేణుగోపాల్‌రెడ్డి, డీడీఎం కార్తీక్, డెమో రాజ్‌కుమార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED HELPERS
jobs Apply Now!
★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు.
No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రవీందర్‌సింగ్ ఎమ్మెల్సీగా గెలవాలని పూజలు

కోడెమొక్కు చెల్లించుకుంటున్న జేఏసీ చైర్మన్ చెన్నమల్ల చైతన్య

వేములవాడ టౌన్, నవంబర్ 7: బీఆర్ఎస్‌నేత, కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించాలని కాంక్షిస్తూ శాతవాహన జేఏసీ చైర్మన్ చెన్నమల్ల చైతన్య గురువారం రాజన్న ఆలయంలో పూజలు చేశారు. కోడె మొక్కు చెల్లించుకొని, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రవీందర్‌సింగ్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, పట్టభద్రులను కలుస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు సర్దార్ రవీందర్‌సింగ్‌కు వేయాలని కోరుతున్నట్లు చెప్పారు. సమావేశంలో శనిగరం అరుణ్‌కుమార్, కుందేటి సత్యనారాయణ, కొత్తకొండ శ్రావణ్, నైతం మహేశ్, బండ అశోక్, పొట్టాల సుధీర్, కన్నం గణేశ్, అరవింద్‌రాజు, అరుణ్, తిరుపతి, రవి తదితరులు ఉన్నారు.

48 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ స్వాధీనం

ముస్తాబాద్, నవంబర్ 7: అక్రమంగా మినీ వ్యాన్‌లో తరలిస్తున్న 48 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని తంగళ్లపల్లి టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రాంమోహన్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ సుధాకర్ తెలిపారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల నుంచి మినీ వ్యాన్‌లో పీడీఎస్ రైస్ తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో గురువారం నేరళ్ల సమీపంలో మాటు వేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, అలాగే జిల్లెల్లకు చెందిన నితిన్, గగులోతు అంగుర, పాండు, రాజు, వేములవాడ మండలం వట్టెంలకు చెందిన సముద్రాల ప్రశాంత్, నేరెళ్లకు చెందిన శ్రీను, డ్రైవర్ ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

సీపీఆర్‌పై అవగాహన

ఇల్లంతకుంట/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట, నవంబర్ 7: గుండెపోటు వచ్చిన వారిని కాపాడేందుకు అత్యవసరంగా చేసే సీపీఆర్‌పై ఇల్లంతకుంట, ముస్తాబాద్ మండలంలోని ఆటో డ్రైవర్లు, వ్యాపార వాణిజ్య సముదాయాల్లో పనిచేసే సిబ్బందికి పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంతోపాటు ముస్తాబాద్ మండలం పోతుగల్ పీహెచ్‌సీలో వైద్యులు, ఎస్ఐలు కదిరె శ్రీకాంత్‌గౌడ్, గణేశ్, ఎల్లారెడ్డిపేట పీహెచ్‌సీలో హెడ్ కానిస్టేబుల్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు.ప్రమాదాలు జరిగినప్పుడు, గుండెపోటు వచ్చి పడిపోయినప్పుడు, ఆత్మహత్యకు యత్నించిన బాధిత వ్యక్తులకు సీపీఆర్, ప్రథమ చికిత్స ఎలా చేయాలో వైద్యాధికారులు శరణ్య, గీతాంజలి ప్రాక్టికల్‌గా చూపించారు.

బీఆర్ఎస్ నేతకు పరామర్శ

పోరండ్ల రమేశ్‌ను పరామర్శిస్తున్న పట్టణాధ్యక్షుడు చక్రపాణి

సిరిసిల్ల టౌన్, నవంబర్ 7: బీఆర్ఎస్ కార్మిక విభాగం పట్టణాధ్యక్షుడు పోరండ్ల రమేశ్ తల్లి కాంతమ్మ గురువారం మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు వెళ్లి పరామర్శించారు. కాంతమ్మ మృతదేహం వద్ద పూల మాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ మున్సిపల్ కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, కేడీసీసీబీ డైరెక్టర్ వీరబత్తిని కమలాకర్, అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి ఉన్నారు.

రైతులు దళారులను నమ్మొద్దు

- పత్తిని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి
- ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- తాళ్లపల్లిలో సీసీఐ సెంటర్ ప్రారంభం

తాళ్లపల్లిలో సీసీఐ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్

ఇల్లంతకుంట, నవంబర్ 7: రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. గురువారం తాళ్లపల్లి గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోల కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికైనందున ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఇక్కడ ఎంపీడీవో శశికళ, ఎంపీవో శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూంపెల్లి రాఘవ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

నిఘా కట్టుదిట్టంగా ఉండాలి

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి

వేములవాడ రూరల్, నవంబర్ 7: శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు నిఘా కట్టుదిట్టంగా ఉండాలని, ఊరూరా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి సూచించారు. గురువారం బొల్లారంలో దాత జనార్ధన్‌రెడ్డి సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా, ఆమె ప్రారంభించి, మాట్లాడారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇక్కడ వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి, మాజీ సర్పంచ్ లచ్చయ్య పాల్గొన్నారు.

శాంతి భద్రతల రక్షణకు పాటుపడాలి

సిరిసిల్లా రూరల్, నవంబర్ 7: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు తంగళ్లపల్లి మండలం కేసీఆర్‌లో గురువారం నిర్వహించిన కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్స్ లేని 76 బైక్‌లు, ఆటో, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సంబంధిత వాహన యజమానులు సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకవెళ్లాలని కోరారు. గ్రామాలకు కొత్త వ్యక్తులు వచ్చినా, ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగినా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇక్కడ సీఐ మొగిళి, ఎస్ఐ రాంమ్మోన్, ఆర్ఎస్ఐ దిలీప్, పోలీసులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

ఇల్లంతకుంట, నవంబర్ 7: రహీంఖాన్‌పేట గ్రామంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గంగాధర్, పీఈటీ మామిడి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2న హుజూరాబాద్‌లో జరిగిన అండర్-17 విభాగం కబడ్డీ పోటీల్లో రాజన్న సిరిసిల్ల రెండోస్థానంలో నిలువగా, ఆ టీంలో ప్రతిభచూపిన కర్ల శ్రీనిజ, అండర్ -19 విభాగంలో ఎల్ నిశాంత్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. 7 నుంచి 9 దాకా యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

చెస్‌పోటీలకు నిజామాబాద్ విద్యార్థులు

కోనరావుపేట, నవంబర్ 7: నిజామాబాద్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు గుండ హరిని, గుండ శర్వాణి రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపిక య్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇటీవల జీనియస్ అకాడమీ చెస్ పోటీలు నిర్వహించగా, జూనియర్, సీనియర్ విభాగాలలో ప్రతిభ చాటారు. నవంబర్ 8న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనను న్నారు. ఈసందర్భంగా విద్యార్థినులను జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఎన్ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎం షాబుద్దీన్, పీఈటీ అజయ్‌కుమార్ అభినందించారు.

ఖోఖో పోటీలకు..

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 7: వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కంకణాల దీక్షిత, జక్కు మధుప్రియ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం కృష్ణహరి తెలిపారు. అండర్-17 విభాగంలో ఎంపికైన ఇద్దరు విద్యార్థులు ఈ నెల 8 నుంచి 10 వరకు సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో ఆదాయం

కలెక్టరేట్, నవంబర్ 6: ఆయిల్‌పామ్‌కు మార్కెట్లో డిమాండ్ బాగున్నదని, పెరిగిన ధరలతో సాగు చేసే రైతులకు దండిగా ఆదాయం వస్తుందని జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమల శాఖ అధికారి కేఆర్ లత పేర్కొన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగుపై రైతుల్లో ఆసక్తి పెరిగిందని, క్రమంగా సాగు విస్తీర్ణం పెంచుకుంటూ అధిక ఆదాయం పొందే దిశగా అడుగులు వేస్తున్నారని వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ మొక్కలను సబ్సిడీపై అందిస్తున్నామని, ఒక్క మొక్క నాటేందుకు అయ్యే ఖర్చు రూ.193 ఉందని, రైతు రూ.20 చెల్లిస్తే, మిగిలిన మొత్తం ఉద్యానవన శాఖ భరిస్తోందని వెల్లడించారు. ఎకరానికి 50 మొక్కలు నాటుకోవాలని, మధ్యలో అంతర పంటగా కూరగాయలు, అరటి, బొప్పాయి, మునగ సాగు చేసుకోవచ్చన్నారు. పంట నిర్వహణ ఖర్చు కోసం ఎకరానికి రూ.4200 చొప్పున నాలుగేండ్లపాటు అందజేస్తామని తెలిపారు. సాగుపై ఆసక్తి ఉన్న రైతులు ఉద్యానవన శాఖకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు అధికారులు వీ గోవర్ధన్ సిరిసిల్ల డివిజన్ 89777 14049, సీహెచ్ లోకేష్ వేములవాడ డివిజన్ 89777 14048 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

వేములవాడ రూరల్, నవంబర్ 7: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వేములవాడ ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం అగ్రహారం డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, మై భారత్ నెహ్రూ యువకేంద్ర కరీంనగర్ సంయుక్తంగా మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ నేటి యువత మాదక ద్రవ్యాల వినియోగానికి బానిసవుతూ ఉజ్వల భవిష్యత్‌ను కోల్పోతున్నారన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, పట్టుదలతో చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. జిల్లా నెహ్రూ యువ కేంద్రం అధికారి వెంకట రాంబాబు, ప్రిన్సిపాల్ శంకర్, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, మర్కొండ శకుంతల, శారద, శోభారాణి, ప్రసాద్, కృష్ణ, ప్రసాద్, నర్సయ్య ఉన్నారు.

ఆత్మ విశ్వాసంతోనే విజయం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 7: ఆత్మ విశ్వాసంతో విజయం సాధించ వచ్చునని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు జే. శివకుమార్ తెలిపారు. గురువారం నారాయణపూర్, బండలింగంపల్లి, ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చదువులో రాణించేందుకు పాటించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. క్లబ్ అధ్యక్షుడు కోట సతీశ్, సభ్యులు పయ్యావుల రామచంద్రం, భాస్కర్‌రెడ్డి, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, పాటి దేవయ్య, పెంజర్ల దేవయ్య, గొర్రె మల్లేశ్, పెంజర్ల రవి తదితరులు ఉన్నారు.

అనారోగ్యంతో గల్ఫ్ కార్మికుడి మృతి

వీర్నపల్లి, నవంబర్7: అనారోగ్యంతో గల్ఫ్ కార్మికుడు మృతి చెందిన సంఘటన గర్జనపల్లిలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన నలిమేట శంకర్(50) ఉపాధి కోసం రెండేళ్ల కిందట దుబాయ్ వెళ్లాడు. అనారోగ్యంతో ఇంటికి చేరుకున్నారు. కరీంనగర్‌లోని ఓ దవాఖానలో పరీక్షలు చేయించుకోగా క్యాన్సర్‌గా తేలింది. రూ.5లక్షలు అప్పు చేసి చికిత్స చేయించారు. ఆరోగ్యం క్షీణిస్తుండడంతో రూ.10లక్షలు అవసరం అవుతాయని వైద్యులు తెలిపారు. ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూశారు. ఈ లోగా ఆరోగ్యం క్షీణించి గురువారం మృతిచెందాడు. శంకర్‌కు భార్య సుశీల, కొడుకు హరిహరణ్, కూతురు శ్రీనిధి ఉన్నారు.

చెరువు శిఖం భూములు కాపాడాలి

వీర్నపల్లి, నవంబర్7: చెరువు శిఖం భూములు కాపాడాలని వన్‌పల్లి కేలోత్‌తండా గ్రామస్తులు గురువారం ఆందోళన చేశారు. సర్వే కోసం తండాకు వచ్చిన ఆర్ఐ ప్రవీణ్‌తో వాగ్వాదానికి దిగారు. భూములు కబ్జాకు గురవుతున్నాయని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా, అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువుకు సంబంధించిన భూమికి ఎట్లా పట్టాలిస్తారని మండిపడ్డారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని తండావాసులను అక్కడి నుంచి పంపించివేశారు. ఉన్నతాధికారులు స్పందించి భూమిని ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

వీర్నపల్లి ఆర్ఐ బదిలీ

వీర్నపల్లి, నవంబర్ 7: మండలకేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న ప్రవీణ్‌కుమార్ సిరిసిల్లకు బదిలీ అయ్యారు. సిరిసిల్లలో వెయిటింగ్‌లో ఉన్న ఆర్ఐ సంతోష్‌ను వీర్నపల్లికి బదిలీ చేశారు. వీర్నపల్లి ఆర్ఐగా పనిచేసిన ప్రవీణ్‌కుమార్ సమర్థవంతంగా పనిచేశాడనే గుర్తింపు ఉంది. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తారని మండలవాసులు చర్చించుకుంటున్నారు.

ట్యాంకర్ పట్టివేత

ముస్తాబాద్, నవంబర్ 7: మహారాష్ట్ర నుంచి జిల్లాలోకి ప్రవేశించి ముస్తాబాద్ మ